మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట






# మండుతోంది

- ఎల్‌నినో ప్రభావంతో పెరగనున్న ఎండతీవత్ర
- దంచికొడుతున్న ఎండలు
- ఉదయం 9గంటలకే ఎండవేడిమి
- మధ్యాహ్నం ఖాళీగా దర్శనమిస్తున్న రహదారులు
- మూడు నెలలు వడగాల్పులు వీచే అవకాశం

**మార్చిలోనే భానుడు తన ప్రతాపాన్ని చూయిస్తున్నాడు.. ఏప్రిల్,మే నెలలో పెరగాల్సిన ఎండ తీవత్ర ఈసారి మార్చి ఆరంభం నుంచే మొదలైంది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతుండడంతో జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలపాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 11గంటలు దాటిందంటే ఎండ వేడిమికి రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు.**

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త

**ఎల్‌నినో ప్రభావం:** ఎండల తీవ్రత ఎక్కువైంది. ఈ ఏడాది ఉష్ణోగ్రత మార్చిలోనే గరిష్ఠానికి చేరుకుంటున్నది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సగటున 3నుంచి4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది కూడా ఎండతీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలే అవకాశంఎక్కువగా ఉందని ఇండ్లలోనే ఉండాలని హెచ్చరిస్తున్నది. గత ఏడాది జూలై నుంచి ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్నది. వర్షాలు తక్కువగా కురియడం, సాధారణం కంటే తక్కు వర్షపాతం నమోదు కావడం ఎండ తీవ్రత పెరిగేందుకు కారణాలుగా చెప్ప వచ్చు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని ఐదు జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో జోన్‌లో ఉండగా ఆరంజ్ జోన్‌కు చేరువలో ఉన్నాయి. అయితేరానున్న రెండుమూడు రోజుల్లో మరో 2నుంచి 3డిగ్రీల ఉష్ణోగ్రతలుపెరిగే అవకాశంఉందని వాతావరణ శాఖ చెబుతున్నది. చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పా అనవసరంగా ఉండలకు బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక వేళ బయటకువెళ్లిన నీళ్లబాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ నీళ్లు తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకట్లు ఉంచుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు.



**శీతలపానీయాల వైపు పరుగులు:** పేదోడి ఫ్రిడ్జ్‌కు గిరాకీ పెరిగింది. చల్లనీ నీళ్లు తాగి ఎండలనుంచి కొంతైనా ఉపశమనం పొందుదామని తాగునీటి కుండలను కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు ఎండల తీవ్రతకు జనాలు సేదతీరేందుకు వివిధ మార్గాలను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా శీతల పానీయాలు తాగేందుకు జ్యూస్ సెంటర్లు, చల్లదనం కోసం పార్కులను ఆశ్రయిస్తున్నారు. వీటితోపాటు ఐస్ క్రీం పార్లర్లు, చెరుకు రసం, మజ్జిక, నిమ్మరసం దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. దాదాపు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎకదారిపొడవునా రహదారుల వెంట నిమ్మరసం బండ్లు, చెరుకురసం బండ్లు వెలిశాయి.

శనివారం నమోదైన ఉష్ణోగ్రతలు

| జిల్లా | ఉష్ణోగ్రతలు |
|---|---|
| నాగర్‌కర్నూల్ | 37.3 |
| మహబూబ్‌నగర్ | 37.5 |
| గద్వాల | 37.6 |
| వనపర్తి | 37.6 |
| నారాయణపేట | 37.4 |



## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్‌మార్చ్

- సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు భరోసా కల్పించేందుకు నిర్వహణ
- అదనపు ఎస్పీ రాములు





కవాతు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి09 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నరని నమ్మకం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని అదనపు ఎస్పీ రాములు అన్నారు. మహబూబ్‌నర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు ఐటిబిపి డిప్యూటి కరస్పాండెంట్ వారి బృందంతో కలిసి అదనపు ఎస్పీ రాములు, జిల్లా కేంద్రంలోని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కవాతు (ఫ్లాగ్‌మార్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాటాడుతూ ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలిగినా ప్రజలలో భరోసా, ధైర్యం కల్పించడం లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నదని చెప్పారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేసే పోలీసులకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీసులు నిరంతరం వారి వెన్నంటి ఉంటారన్న భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. ఈ కవాతు పరదేశీ నాయుడు చౌక్, లైబ్రరీ, రామమందిరచౌక్, బండ్లగేరి, పాత రైల్వేగేట్, వీరన్నపేట, టిడిగుట్ట, ఖలీల్‌చౌక్, క్లాక్‌టవర్, పాన్‌చౌరస్తా, తూర్పుకమాన్ మీదుగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు చేరారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ఓఎస్‌డీగా వంశీకృష్ణారెడ్డి నియామకం



ఓస్‌డిగా బాధ్యతలు చేపడుతున్న వంశీకృష్ణారెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి09 ప్రభాతవార్త:** తెల్కపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామానికి చెందిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొపెసర్ వంశీకృష్ణారెడ్డిని అదిలాబాద్ జిల్లా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ఓఎస్‌డీగా వంశీకృష్ణారెడ్డిని నియమించడం పట్ల మండల కేంద్రానికి చెందిన సీఎల్ఆర్ విద్యా సంస్థ అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వి.రాజ మహేందర్‌రెడ్డిలు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎల్ఆర్ విద్యా సంస్థలో పూర్వ విద్యార్థి అని, మరిన్ని పదవులు అధిష్టించాలన్నారు. శనివారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆధ్వర్యంలో వంశీకృష్ణారెడ్డి ఓ.ఎస్.డిగా బాధ్యతలు చేపట్టారు.

## మహిళల రక్షణే షీటీమ్స్ ప్రధాన లక్ష్యం : ఎస్పీ



**వనపర్తి టౌన్,మార్చి 9,ప్రభాతవార్త:** మహిళలు, యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భ యంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయని తెలిపారు.విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భమపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నింది తులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికల పై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రీఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్య క్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఇప్పటివరకు ఫిబ్రవరి నెలలో 5 ఫిర్యాదులు రాగా 3 ఇ పెట్టి కేసుస్ బుక్ చేయనై నాది.రెస్పాండంట్స్ 8 పేరెంట్స్ 15 కౌన్సిలింగ్ 8 షీటీమ్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వ హించడం జరిగింది.అట్టి వివరాలను వెల్లడించారు.చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు.మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫోటోలు,వీడియోలు పోస్టుచేసేసమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 6303 923211 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించుకోవాలి

- పిసిసిఎఫ్ రాకేష్ మోహన్ దోబిరాల్
- నల్లమలలో బౌరమ్మ వాచ్ టవర్ ప్రారంభం

**లింగాల,మార్చి 09 ప్రభాతవార్త:** అడవులు కాపాడుకుంటూ అడవుల్లో ఉన్న వన్యప్రాణులను సంరక్షించుకోవాలని పిసిసిఎఫ్ రాకేష్ మోహన్ దోబిరాల్ అన్నారు. శనివారం మంల పరిధిలోని పద్మనపల్లి ఫారెస్టు పరిధిలోని నూతనంగా నిర్మించిన ఫారెస్టు వాచ్ టవర్ ప్రారంభించారు. ఈసందర్భంగా పిసిసిఎఫ్ రాకేష్ మోహన్ దోబిరాల్ మాట్లాడుతూ అడవులు మానవ మనుగడకు దోహదపడుతాయన్నారు. అడవుల్లో ఎవరు కూడా నిప్పు పెట్టరాదని కోరారు. అటవి ప్రాంతంలో వన్యప్రాణులకు హాని కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. అంతకు ముందు నూతనంగా నిర్మించిన ఫారెస్టు వాచ్ టవర్ ముందు మొక్కలు నాటారు.కార్యక్రమంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ క్షితిజ, అచ్చంపేట ఎఫ్ డిఇఓ తిరుమల్‌రావు, శ్రీనివాస్, లింగాల ఎఫ్ఆర్ఓ వీరేశం, అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు.



వాచ్ టవర్ ప్రారంభిస్తున్న పిసిసి ఎఫ్ రాకేష్‌మోహన్ దోబిరాల్, అటవిశాఖ అధికారులు

## ఆరు గ్యారంటీలు కావు.. 420 హామీలు

- పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా తీర్పు భిన్నంగా ఉండబోతోంది..
- ఎంఎల్‌సి ఎన్నికలో మనదే విజయం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 9,ప్రభాతవార్త:** ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లను ప్రకటించిందని అవి గ్యారంటీలు కావు 420 హామీలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో వనపర్తి మండల బి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తల సమావేశం అధ్యక్షులు మాణిక్యం అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ తెచ్చిన తెలంగాణ లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలేని హామీలు రైతు రుణ మాఫీ,రైతు బంధు,ధాన్యం కొనుగోలు బోనస్ 500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తిసిందని అని ఇట్టి విషయం ప్రజలకు స్పష్టం చేయాలన్నారు.సాగునీరు కె.సి.ఆర్ పొదుపుగా వాడి రైతులకు ఏప్రిల్ వరకు అందించామని నేడు కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజున కెనాల్స్ ఎండిపోయి రైతులను ఇబ్బంది పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.కాంగ్రెస్ కొత్తగా పనులు చేస్తుందని నమ్మకం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు ఇచ్చిన పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేయాలని కార్యకర్తలకు మాజీ మంత్రి దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేకత మొదలైందని ఈ రెండునెలలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో మిగిలిన నాయకులు నికార్సైన వారు ఉన్నారని మీ మీద నాకు పూర్తి విశ్వాసం,నమ్మకం ఉందని అంతే విశ్వాసముతో కసిగా పని చేసి పార్లమెంట్,ఎం.ఎల్.సి ఎన్నికలో విజయం సాధించాలని అన్నారు.ఈ సమావేశములో మాణిక్యం,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి,వాకిటి.శ్రీధర్.పి.రమేశ్ గౌడ్ సీనియర్ నాయకులు బి.లక్ష్మయ్య,కురుమూర్తి యాదవ్,జి.రాములు యాదవ్,మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్,చెన్న రాములు, కోళ్ల.వెంకటేష్, చంద్రశేఖర్,నాయక్,మార్కుఫెడ్ డైరెక్టర్‌విజయ్,ఎం.పి.టి.సిలురంగారెడ్డి,ధర్మానాయక్,ధర్మ శాస్త్రి,శ్రీనివాసులు,రాజేశ్వరి,భాను ప్రకాష్, రఘువర్ధన్‌రెడ్డి,మాధవ్‌రెడ్డి,విష్ణు యాదవ్,దేవర్ల,నరసింహ,దేవేందర్ నాయుడు,కస్నా నాయక్,కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠస్వామి ఆశీస్సులతో గెలుస్తాం

– బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



భక్తులు అన్నప్రసాదాలు అందిస్తున్న డీకే అరుణ

**మహబూబ్‌నగర్, మార్చి 9, ప్రభాతవార్త:** నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో గెలుపు ఖాయమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తం చేస్తారు. మహబూబ్‌నగర్ కొత్తగంజ్‌లోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆమె శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు వడ్డించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తప్పక విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. శివుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని 17స్థానాల్లో 12ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. కేంద్రంలో మోడీ గత పదేండ్లలో పేదల కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గతంలోఏ ప్రభుత్వం చేపట్టలేదని చెప్పారు. దేశ ప్రజల 500ఏండ్ల నాటి కల రామ మందిరం నిర్మాణం చేపట్టి దేశ ప్రజల మనుస్సుల్లో మోడీ చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.అనంతరం డీకే అరుణ, పద్మజారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు సన్మానించారు.ఆమె వెంట బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్లు

- సెగ్రిగేషన్ షెడ్లలో తయారుకాని సేంద్రీయ ఎరువులు
- ఆదాయం కోల్పోతున్న గ్రామ పంచాయతీలు
- అధికారులు దృష్టి సారించి వినియోగంలోకి తీసుకుని రావాలంటున్న ప్రజలు



వనపర్తి మండలం నాచహళ్లి గ్రామ శివారులో నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్లు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 09, ప్రభాతవార్త** గ్రామాలను పట్టణాలను పరిశుభ్రంగా మార్చడంతో పాటు చెత్త నుంచి సంపద సృష్టించడానికి గత ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తడి పొడి చెత్త వేరు చేసేందుకు గాను ఉపాధి హామి పథకం ద్వారా సెగ్రిగేషన్ షెడ్లను మంజూరు చేసి నిర్మాణంను చేపట్టింది. గ్రామా ల్లో ఎక్కడ చెత్త కనిపించకుండా ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు చేర్చి సెగ్రిగేషన్ షెడ్లలో తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఎరువు లను తయారు చేసి గ్రామ పంచాయతీలలో నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు మూలన పడి దర్శనమిస్తున్నాయి. సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణం ఉద్దేశం మంచిదైనప్పటికి ఆచరణలో మాత్రం కార్యరూపం దాల్చకపోవడంతో లక్ష్యం నెరవేరకుండా దెబ్బ తింటుంది. గ్రామాలు, పట్టణాలో సైతం వీటిని నిర్మించారు. తడి పొడి చెత్తను వేరేచేసేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటికి బుట్ట లను సైతం పంపిణి చేశారు. చెత్త సేకరించే విషయమై ప్రజలకు అవగాహన కల్పించారు. పకడ్బందీగా చెత్తను డంపింగ్ యార్డుకు సెగ్రిగేషన్ షెడ్లకు చేర్చేందుకు గాను ప్రతి గ్రామ పంచాయతీకి గత ప్రభుత్వం ఒక ట్రాక్టర్‌ను కూడా మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆ ట్రాక్టర్ ద్వారా గ్రామాల్లోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డుల వద్ద కుప్పగా పోసి ఆ తరువాత తడి పొడి చెత్తలను వేరు చేసి సేంద్రీయ ఎరువును తయారు చేసే లక్ష్యంగా గ్రామాలకు ఆదాయం వనప రులను సమ కూర్చే దిశగా గత ప్రభుత్వం తీసు కున్న చర్యలు పూర్తి స్థాయిలో అమలు జరగడంలేదు. ఆయా గ్రామాల్లో జనావాసాలకు దూరంగా గ్రామ శివారులో వీటిని ఏర్పాటు చేశారు. తడి పొడి చెత్తను ఆరబెట్టేందుకు డ్రైవింగ్ ప్లాంట్స్‌ను స్టోర్‌రూమ్‌లను సైతం ఏర్పాటు చేశారు. పాచిపోయిన ఆహారం కుళ్లిన కూరగాయలు, ఆకుకూరలు, కుళ్లిన మెతుకులు పండ్లు వంటి తడి చెత్త డబ్బాలో చిత్తు కాగితాలు, తుప్పు పట్టిన వస్తువులు, ప్లాస్టిక్ సంచులు, బాటిల్స్ తదితర వాటిని పొడి చెత్త డబ్బాలో వేయాలి. గ్రామంలో, పట్టణంలో గల పారిశుద్ధ్య కార్మికులు సెగ్రిగేషన్ షెడ్లు తడి పొడి చెత్తను వేరు చేసి కెటాయించిన అరలో వేయాలి.తడి పొడి చెత్తనువేరు చేసి తయారు చేసిన సేంద్రీయ ఎరువును హరితహారం మొక్కలకు వేయడంతో పాటు రైతులకు విక్రయించి పంచాయతీలు ఆదాయాన్ని సమకూ ర్చుకోవాలి. గ్రామాల్లో సేంద్రీయ ఎరువులను తయారు చేయకపోవడంతో గ్రామ పంచాయతీలకు ఆదాయం వనరులు తగ్గుతున్నాయి కాని అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరుగారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

> గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా మార్చి చెత్త నుంచి సంపదను సృష్టించాలనే సంకల్పం కాస్త నీరుగారుతుంది. గత ప్రభుత్వం హయాంలో ఉపాధిహామీ పథకం ద్వారా తడి పొడి చెత్త నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేయాలని సెగ్రిగేషన్ షెడ్‌లను ఏర్పాటు చేసింది. కాని అవి నిరుపయోగంగా మారడంతో లక్షలాది రూపాయలతో కట్టిన షెడ్లు అక్కరకు రాకుండా పోయాయి. సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించినప్పటికి అవి ఆచరణకు కార్యరూపం దాల్చలేదు. వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించి పట్టించుకోవాల్సిన అధికారులు కూడా చేతులెత్తయడంతో లక్ష్యం కాస్త నెరవేరకుండాపోయింది.

**నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్లు :** గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వం ఒక్కొక్క షెడ్డుకు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించినప్పటికి నిర్వహణ లేక అస్తవ్యస్థంగా మారాయి. ప్రస్తుతం నిరుపయోగంగా ఉండడంతో వీటి నిర్మాణాలకు వెచ్చించిన నిధులు వృథా కాగా షెడ్లు నిరుపయోగంగా పిచ్చి మొక్కలతో దర్శన మిస్తున్నాయి. లక్షల రూపాయలతో నిర్మించినప్పటికి ఉపయోగంలోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు కంపోస్టు షెడ్లను ఉపయోగంలోకి తీసుకువచ్చి సేంద్రీయ ఎరువును తయారుచేసి పంచాయతీకి వచ్చేలా చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామ పంచాయతి పరిధిలో ప్రతి ఇంటి నుండి ట్రాక్టర్ ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల వద్ద తడిపొడి చెత్తలను వేర్వురుగా చేయాల్సి ఉండగా ఆచరణలో అమలు కావడం లేదు. పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో చెత్త వ్యర్థపదార్థాలను సెగ్రిగేషన్ షెడ్లలోని కుండీలలో వేయకుండా బయట డంపు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. వచ్చింది వచ్చినట్టు కుప్పగా ఒకే చోట పోయడంతో షెడ్లలో వేరు వేరు అవసరాల కోసం ఏర్పాటు చేసిన స్థలాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అధికారులు గ్రామ పాలకుల నిర్లక్ష్యంతో తడిపొడి చెత్తనువేరు చేయడం సేంద్రీయ ఎరువుల తయారు చేయడమనేది ప్రక్రియ అటకెక్కింది. తడిపొడి చెత్తను వేరువేరుగా సేకరించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. తడి పొడి చెత్త వేరు చేయడం సేంద్రీయ ఎరువుల తయారీపై పంచాయతీ కార్యదర్శులు అప్పటి సర్పంచులు కాస్త హడావిడి చేసి చేతులను దులుపుకున్నారు. ఇప్పటికైనాఉన్నతాధికారులు స్పందించి తడి పొడి చెత్తను వేరు చేయడంతో పాటు సేంద్రీయ ఎరువులుతయారు చేసేలా చర్యలను చేపట్టాలనిఆయా గ్రామాలప్రజలు రైతులు కోరుతున్నారు.



### సెగ్రిగేషన్ షెడ్‌ను వినియోగంలోకి తీసుకుని రావాలి



చెత్త సేకరణకు వచ్చే సమయంలో తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహనను మరొకసారి కల్పించాలి. విడివిడిగా సేకరించిన చెత్త ద్వారా తయారు చేసే సేంద్రీయ ఎరువు పంట పొలాలకు ఎంతగానో ఉపయోగపడుతాయి. సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తీసుకుని రావడం సేంద్రీయ ఎరువు తయారు చేయడం వల్ల అటు రైతులకు ఇటు గ్రామ పంచాయతీలకు ఆదాయం కలిసి వస్తుంది. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకుని రావాలి.

-రాజవర్ధన్‌రెడ్డి, రైతు, రేవల్లి మండలం

## కమనీయం శివపార్వతుల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

**జడ్చర్ల, మార్చి9, ప్రభాతవార్త:** జడ్చర్ల పద్మావతి కాలనీలోని సంతోషి మాత అమ్మవారి ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణం జరిపించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ, శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా శనివారం ఉదయం రుద్రాభిషేకం, మహాన్యాస పూర్వ రుద్రాభిషేకం నిర్వహించారు. శివుడికి, అమ్మవారికి, సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు. పాతబజార్ శివాలయంలో భక్తులు జాగరణ చేశారు. ఉదయం భక్తిశ్రద్ధలతో ఉపవాసం విరమించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భార్గవశర్మ, గోపీ శర్మ, కిరణశర్మ, గోనెల రాధాకృష్ణ, నర్సింహులు, కృష్ణయ్య, లక్ష్మీప్రసన్న, జ్యోతి, సత్యమ్మ , భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సిసి రోడ్డు పనులను పరిశీలన చేసిన కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య

**గద్వాల ప్రతినిధి మార్చి9 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి రోడ్డు నుండి దేవాలయం వరకు 40 లక్షల వ్యాయామంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను గద్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య శనివారం పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి భక్తులకు రోడ్డు అందుబాటులోకి తీసుకురావాలని రోడ్డు నిర్మాణంలో ఎక్కడ కూడా లోపాలు తలెత్తకుండా నాణ్యమైన సిసి రోడ్డు వేసి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. వీరి వెంట అమరవాయి కృష్ణారెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్‌రెడ్డి, గోవిందు, మల్దకల్ మాజీ ఉప సర్పంచు సికినమల్దకల్, పెద్దొడ్డి మాజీ సర్పంచు రఘుపతి, పెద్దొడ్డి రామకృష్ణ, సదలోనిపల్లి గోపాల్, చిన్న కిష్టన్న, ఏసేపు తదితరులు ఉన్నారు.

## గోవింద నామస్మరణంతో భక్తుల పూజలు

**మల్దకల్ మార్చి 9 ప్రభాతవార్త:** ఆదిశిలాక్షేత్రం హరిహరాదుల కొలువైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో హజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఉదయం దేవాలయాలలో అభిషేకాలు పంచామృతాభిషేకం అలంకార సేవ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తాదులకు దేవస్థానం తరపున అన్నదాన సంతర్పణ పూజలు చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రహ్లాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవాలయం దర్శించుకుని స్వామి వారి కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని తెలిపారు. దేవాలయ అభివృద్ధి రోజు రోజుకు భక్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. భక్తి మార్గంలో సిసి రోడ్డువేయించడం ద్వారాదేవాలయానికి మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జోషి రవి, చంద్రశేఖర్ రావు, బాబురావు, అశోక్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎన్‌యస్‌యుఐ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా జి.రాఘవరెడ్డి



నియామక పత్రాన్ని అందుకుంటున్న రాఘవరెడ్డి

**కొత్తకోట మార్చి9 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన జి.రాఘవరెడ్డి ఎన్నికయ్యారు. శనివారం అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో దేవరకద్ర ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డినాకు బాధ్యతలు అప్పజెప్పినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని అన్నారు. 6 గ్యారెంటీలు అమలు దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని సంతోషం వ్యక్తం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తున్న మన ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మనం అందరం కలిసి కట్టుగా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నాగవరపు బీమపల్లి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోయేజ్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్‌రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

**గద్వాల ప్రతినిధి మార్చి9 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగుపేట శివాలయంలో కొలువైన పరమశివుడికి మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్స్ మహా శివుడిని శనివారం దర్శించుకున్నారు. ముందుగా శివనామస్మరణంతో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేద ఆశీర్వాచనం మహా మంగళహారతి తీర్థప్రసాదాలు స్వీకరించి తమ మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. అనంతరం స్వామి వారి పట్టు కండువాతో కౌన్సిలర్ అనిత నర్సింహులు చైర్మన్ కేశవ్, కౌన్సిలర్లకు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టై శ్వర్యాలతో దీన దివెన అభివృద్ధి చెందాలని భగవంతునికి మనస్పూర్తిగా కోరుకున్నట్లు చైర్మన్ కేశవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీను పూడురు కృష్ణ నరహరి గౌడ్, మహేశ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహేశ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో మహిళలు ముందంజ

**● బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డీకే అరుణమ్మ**



మహిళలను సన్మానిస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ

**అమరచింత మార్చి9 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు, డీకే అరుణమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఏర్పాటు చేసిన మహిళల సన్మాన కార్యక్రమానికి హజరయ్యారు. చేనేత, బీడీ, టైలరింగ్ కార్మికులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను డీకే అరుణమ్మ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళా మణుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారస్తులకు బ్యాంకుల ద్వారా రుణాలు పొందుతున్నారని మహిళలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె మహిళలను కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో రాష్ట్రంలో 17 సీట్ల గాను 12 సీట్లలో బిజెపి పార్టీ గెలుస్తుందని మహిళలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకీఅండగా ఉండాలని ఆమె మహిళలను కోరారు. దేశం సుభిక్షితంగా ఉండాలంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, బి.కొండయ్య, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువరాజు, బిజెపి పట్టణ అధ్యక్షులుభాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, సిద్దు రాములు, ఊట్కూర్ భాస్కర్, అనిల్, వెంకట్రావు, బిజెపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలితరం దళితకవి దున్న ఇద్దాసు

**● అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ**



అయ్యవారిపల్లిలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ

**ఉప్పునుంతల, మార్చి 09 ప్రభాతవార్త:** తెలంగాణ తొలితరం దళిత కవిగా దున్న ఇద్దాసు గుర్తింపు పొందారని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. దున్న ఇద్దాసు ముని మనుమడు అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న దున్న విశ్వనాథంచే రచింపబడిన దున్నఇద్దాసు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్న ఇద్దాసు దళిత కుటుంబంలోజన్మించి పశువులకాపరిగా, జీతగాడిగా, జీవి తాన్ని ప్రారంభించి దళిత మహాయోగిగా గుర్తింపు తెచ్చుకోవడం గమనార్హం అన్నారు. నల్గొండ జిల్లా పెద్దపుర మండలం చింతపల్లిలో జన్మించిన ఆయన భక్తి జ్ఞానతత్వ బోధనలను ప్రచారం చేసి ప్రజలలో భక్తి ఉద్యమం వైపు చైతన్యపరిచారన్నారు. అనాదిగా అంటరాని వారిగా బ్రతుకుతున్న దళిత కుటుంబాలలో తెలంగాణలో దున్న ఇద్దాసు, రాయలసీమలో ఆదోని లక్ష్మమ్మ, బోయి భీమన్న లాంటి మహాకవులు, యోగులు జన్మించడం దళితజాతి సుకృతమన్నారు. సమాజం గుర్తించిన గొప్ప తత్వవేత్తల పుస్తక ఆవిష్కరణ చేయడం తనఅదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. దున్నఈదాసు తన జీవిత కాలంలో 44 తత్వాలను రచించారని అందులో దళితుల ఆవేదనను, వర్గ, వర్ణ విచక్షణను తత్వాలలో పొందుపరిచారని ఆయన అన్నారు. ఆయన రచించిన తత్వ గీతాలలో సమాజాన్ని సంస్క రించే దిశగా తత్వబోధన చేశారన్నారు. ఆచార్య బిరుదు రామరాజు వంటి వారు ఇద్దాసును మాదిగ మహాయోగిగా కీర్తించారని ఆయన గుర్తు చేశారు. సుంకిరెడ్డి నారాయణరెడ్డి వంటి చరిత్రకారులు ఆయనను తొలిదళిత కవిగా గుర్తించారన్నారు. అచలయోగిగా సంకీర్తనకారుడిగా, తత్వవేత్తగా అట్టడుగు వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడని ఆయన కొనియాడారు. నేటికి నల్గొండ జిల్లాలో ఆయన ఆరాధన ఉత్సవాలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. భక్తి జ్ఞాన వైరాగ్యాన్ని ప్రబోధిస్తూ ఊరు తిరుగుతూ భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేశాడు. ఈ క్రమం లో ఆయనకు వందలాదిగా శిశువులు, శిష్యులు వెంట నడిచారు. అలా ఊరు తిరుగుతూ అచ్చంపేట సమీపంలోని అయ్యవారిపల్లిలో ఆశ్రమాన్నిఏర్పాటు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నేటికి వారి వంశస్థులు అక్కడే ఉద్యోగాలు చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ పుస్తకా విష్కరణ కార్యక్రమంలో జై భారత్ జాతీయ కార్యదర్శి రమణమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్, లోక్‌నాథ్, రజని, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుకట్టఅనంతరెడ్డి, పిరట్వాన్‌పల్లి ఎంపిటిసి దూరం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌ఊర్మిళ యాదవరెడ్డి, గుద్దటి బాలరాజు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగింపుకు సహకారం అందించాలి



మాట్లాడుతున్న మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్

**ఆత్మకూర్, మార్చి 9, ప్రభాతవార్త:** అభివృద్దిలో వెనుకబడినటువంటి మక్తల్ నియోజకవర్గం నిరంతరం అభివృద్ధి బాటలో కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం అహర్నిశలు కష్టపడి గెలుపు కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు మక్తల్ నియోజకవర్గం ప్రజలు సహకారం అందించాలని పలువురు కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలుగా మక్తల్ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని అంతేకాకుండా నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా దూరంగా నెత్తివేయబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తాలూకాకేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో పాటుగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు అభివృద్ధి బాటలో కొనసాగాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్రారెడ్డి గెలుపుకు ప్రజల సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల సమయంలో ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేసేందుకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన కోరారు. ఈ సమావేశంలో భజన కాంగ్రెస్ నాయకులు రాజు శ్యామ్ చిన్న కాంగ్రెస్ నాయకులు చిరంజీవి రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి 47వ బ్రహ్మోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ అయ్యలూరి రఘునంద చార్యులు

**వనపర్తి టౌన్, మార్చి 9, ప్రభాతవార్త:** వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానమును 1977 సం ఫాల్గుణ శు పంచమి బుధవారం అశ్వినీ నక్షత్రమున తేది 23.02.1977 శ్రీశ్రీశ్రీ త్రిదండి పెద్ద శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారిచే ముహూర్థము నిర్ణయించబడి వారి స్వహస్తములచే ప్రతిష్టించ బడినది. ప్రతిష్ట సమయమందు వారము రోజులు వారు విచ్చేసి 26వ స్వాదాయ జ్ఞానయజ్ఞమును నిర్వహించారు. తదుపరి కాలంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారిచే శ్రీరామ స్థూపము ప్రతిష్ట గావించ బడినది. మన అపర రామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు మన పెద్దజీయరు స్వామి వారి ఆదేశము మేరకు అధిక జ్ఞానసముపార్జనకై నడిగడ్డ పాలెం ఆశ్రమములో చేరుటకై అదే ముహూర్తము నందు వనపర్తి నుండే బయలు దేరారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు స్వహస్తాలతో శ్రీ సుదర్శన నారసింహ స్వామి, శ్రీ విశ్వక్సేన పెరుమాళ్ళ ప్రతిష్ట, ఆళ్వారులభగవత్ రామానుజుల, మనవాళ మహా మునుల మూల మూర్తులను, రాజగోపుర కలశ ప్రతిష్ట, ప్రాకారము, అధ్యయన మంటపములను ప్రారంభోత్సవము చేశారు. ఈ ఆలయములో బ్రహ్మోత్సవములు, పవిత్రోత్సవములు, అధ్యయనోత్సవములు, ధనుర్మాస ఉత్సవములు మరియు అన్ని ఉత్సవాలు, అన్ని తిరునక్షత్రాలు నిర్వహిస్తూ ప్రతి శుక్రవారము స్వామి వారికి అభిషేకములు, విశేష కార్యక్రమములు, మరియు అన్ని పండుగలు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవములు అన్నియు పాంచరాత్ర ఆగమము ప్రకారము శాస్త్రీయంగా భక్తుల యొక్క విశేష సహకారములచే నిర్వహించబడుచున్నవి. ఇంకనూ ఎవరేనీ పెద్దలు విచ్చేసినప్పుడువారి వసతికై వసతి గృహము, అర్చకులకు నివాస గృహలు నిర్మించ వలసి ఉన్నది. దీనికై తమ వంతు సహకారములు అందిస్తారని ఆశిస్తున్నాము అన్ని అన్నారు. చైర్మన్ అయ్యలూరి రఘునాథాచార్యులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీబ్రహ్మోత్సవ కమిటీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలేఖ్య తిరుమల, అంగడి నరేందర్ పాల్గొన్నారు.

# టీ శాట్ చైర్మన్‌గా కొరటికల్ గ్రామవాసి ఎంపికపట్ల హర్షం



కొరటికల్‌లో టీ శాట్ చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ఉప్పునుంతల, మార్చి 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బోధనపల్లి వేణుగోపాల్‌రెడ్డి తెలంగాణ స్కిల్స్, అకాడమిక్ అండ్ ట్రైనింగ్ శాఖకు సీఎం రేవంత్‌రెడ్డి చైర్మన్‌గా నియమించడం పట్ల గ్రామస్తులతో పాటు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన స్వగ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఫర్ తెలంగాణ స్టేట్ నెట్‌వర్క్ ద్వారా నిర్వహించబడుతున్న ఉపగ్రహ టివి నెట్‌వర్క్ విద్య, ఉపాధి, ఆరోగ్య, సంరక్షణ, వ్యవసాయం వంటి వారిపై కార్యక్రమాలను ప్రసారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. టీ శాట్ ద్వారా మూడవ తరగతి నుండి 8వ తరగతి వరకు అన్ని విషయాలపై డిజిటల్ పాఠాలను ప్రసారం చేయనున్నట్లు ఆయన చెప్పారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమం ద్వారా ప్రీస్కూల్ పిల్లలకు ప్రతిరోజు ఒకగంట లైవ్ స్టేషన్లను ప్రసారం చేస్తున్నామని ఆయన తెలిపారు. టి శాట్ ఉపగ్రహ నెట్‌వర్క్ ద్వారా తెలంగాణ ప్రాంత వ్యాప్తంగాఅంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలు లబ్ది పొందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రతిరోజు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలలో డిజిటల్ తరగతులను ప్రసారం చేయనున్నామని చెప్పారు. ఇటీవల గ్రామ ప్రభుత్వం జారీ చేసిన టెట్, గ్రూప్ 1 ఔత్సాహికుల కోసం పేరొందిన అధ్యాపకులతో ప్రత్యేక, ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు ప్రసారం చేసి పరీక్ష విధానాలపై మార్గదర్శకత్వం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ప్రత్యేక కోచింగ్ తరగ తులను ప్రసారం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వ్యవసాయ, పశుపోషణ రంగాలలో రైతులను ప్రోత్సహించడానికి వ్యవసాయ శాఖ ప్రొఫెసర్లతో కలిసి రైతులతో ప్రత్యక్ష ఇంటరాక్టివ్ ప్రోగ్రాములను ప్రసారం చేస్తున్నా మని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం స్పెషలిస్ట్ వైద్యులచే సలహాలు, సూచనలను టీశాట్ ద్వారాపొందవచ్చునిఆయన సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గోపిరెడ్డి వెంకటరెడ్డి, మండల రైతు కిసాన్‌మేళా మండల అధ్యక్షుడుగోపిరెడ్డి రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న జెడ్పీచైర్ పర్సన్

**గద్వాల్ ప్రతినిధి, మార్చి9 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం 2 వ వార్డు నందీశ్వర్ ఆలయంతో పాటు తెలుగుపేట శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం శివభక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో జడ్పిచైర్మన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. వారితో పాటు డీటీడీసీ నర్సింహ ఇసాక్, నర్సింహులు, నాగేందర్ యాదవ్, ఆనంద్ గౌడ్, నెంబర్ నర్సింహ, కృష్ణ వర్ధన్ రెడ్డి, ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, జమల్ వెంకన్న, గోపాల్, సాంబ, మహేశ్, పరమేశ్, రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వంశీ పేరు ఖరారు చేయడం పట్ల హర్షం



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, మార్చి09 ప్రభాతవార్త:** శివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి చల్లా వంశీ చంద్‌రెడ్డి పేరు ఖరారు చేయడం పట్ల ఏఐసీసీ అధ్యక్షులుఖర్గే, సీఎంరేవంత్‌రెడ్డిలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి కొద్ది మంది లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి పేరు ఖరారు చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పాలమూరు పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందన్నారు.

## గురుకుల విద్యార్థినులకు నారీశక్తి- ఫిట్‌నెస్ రన్ కార్యక్రమం



గెలుపొందిన విద్యార్థులతో సేవా బృందం సభ్యులు

**కల్వకుర్తి, మార్చి 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక కల్వకుర్తి మహాత్మా జ్యోతిబాపూలే, తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు నారీశక్తి-ఫిట్‌నెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పరుగు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ దేశంలో అనేక రంగాల్లో మహిళలదే పైచేయి ఉందన్నారు. దేశం కోసం పోరాటాలు చేసి స్ఫూర్తివంతమైన ఎందరో మహిళ మూర్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పరుగు పందెంలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు చింటూ, పాఠశాల పీఈటీ సింధూ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా గుండాల అంబరామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**వెల్దండ, మార్చి 09 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శివరాత్రి రోజు వెల్దండ మండల కేంద్రంలో పాండురంగనాయక దేవాలయంలోని మూల విరాట్ల పల్లకి సేవ నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు అంబరామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. కార్యక్రమంలో చైర్మన్ సందీప్‌రెడ్డి, ఈఓ ప్రసాద్, కిషన్, ఆలయ అర్చకులు బాలస్వామిశర్మ, కృష్ణయ్యశర్మ, శివప్రసాద్, సంతోష్‌శర్మ, నరహరిశర్మ, సురేష్‌శర్మ తదితరులు ఉన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటా : మక్తల్ ఎమ్మెల్యే



**ఆత్మకూర్, మార్చి 9, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన శాంతప్ప అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం రోజు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధితున్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య కారణాల మూలంగా చేరినటువంటి శాంతప్పను ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ మేరకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చించినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు వెల్లడించారు. అనారోగ్య పాడిన పడినటువంటి కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి ఒత్తిడికి లోను కావద్దని పార్టీతో పాటుగా తాను కూడా ఆదుకునేందుకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చినట్లుగా మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజుయాదవ్ తెలిపారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్టేద్దాం

**బీజేపీ రాష్ట్ర నాయకులు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి**



బీజేపీలో చేరిన యువకులు

**కొత్తకోట, మార్చి 9, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కలసి కట్టుగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం కొత్తకోట బీజేపీ పార్టీ కార్యా లయంలో ఈనెల 12న హైదరాబాద్ ప్రాంతానికి కేంద్ర హెూ శాఖ మంత్రి అమిత్ష వస్తున్న సందర్భంగా కొత్తకోటలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాఅతిథాలుగా డోకుర్ పవన్ కుమా ర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలని ఉద్దేశించి మాట్లాడారు. భారత దేశంలో మూడో సారి భారత ప్రధాని నరేంద్ర మోడీఅవుతున్నారని జోశ్యం చెప్పారు. బీజేపీ సిద్ధాంతాలు, నియమాలు, భారత సాంస్కృతే మరోసారి బీజేపీకి పట్టం కడు తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం కొత్తకోట పట్టణానికి చెందిన ప్రముఖ ముస్లిం యువకుడు, ప్రముఖ వ్యాపారి ఖాజా మైనోద్దిన్, ఎరుకల కుల యువ నాయకుడు ఒల్డుమాన్ రవి, సాగర కుల యువ నాయకుడు చిర్ల ప్రశాంత్ సాగర్ తిరిగి సొంత గూటి బిజెపి లోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్, సభిరెడ్డి, వెంకట్ రెడ్డి, పబ్బు నరేందర్ గౌడ్, సాయిరామ్, ధాబాశ్రీనివాస్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, చీర్ల నరసింహ, స్టార్ బాలు, రవి నాయుడు, రామన్‌గౌడ్, పామపురం రవీందర్ రెడ్డి, సంపత్ కుమార్, మోగిలన్న, విక్రమ్ గౌడ్, పిజి మహేష్ యాదవ్, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీస్పీని కలిసిన డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి



**వనపర్తి టౌన్, మార్చి 9, ప్రభాతవార్త:** వనపర్తి నూతన డి.ఎస్.పిగా వచ్చిన వెంకటేశ్వర్లుని కలసినా ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డికి పుష్పగుచ్ఛాం శాలవాతో సత్కరించడం జరిగింది. వనపర్తికి మరువలేని సేవలందిస్తారని ఆశిస్తున్నామని చెప్పడం జరిగింది. అదేవిధంగా మీరు గొప్ప వైద్యులు ప్రజల సేవలకు ఎల్లకాలం తోడుబాటు ఉండి మంచి వైద్యం అందించాలని పేదల డాక్టర్‌గా గొప్పగా పేరు పొందారని మీ సేవలో అమోఘమని అభినందన యకమని డిఎస్పి కొనియాడటం జరిగింది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ వితరణ



**కల్వకుర్తి, మార్చి 09 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని జేఎల్‌బి రోడ్డులోని శివాలయం దగ్గర భక్త బృందం సభ్యులు, నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీసర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై భక్తుల కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మహాశివరాత్రి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో మహావైభవంగా పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించుకుంటు న్నారని, శివుని కృపతో ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ధార్మిక భావనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేష్ సమకూర్చిన వాటర్ బాటిల్స్‌ను ఉప్పల ట్రస్ట్ సభ్యులు వితరణ చేశారు. కార్యక్రమంలో ఉప్పలసభ్యులు దారమోనిగణేష్, కొప్పుల శ్రీవాణి, కరుణాకర్, శ్రీనివాసులు, కిశోర్, కృష్ణ ఉన్నారు.

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా కుర్మిద్ద యాదగిరి



**వెల్దండ, మార్చి 09 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కుర్మిద్ద యాదగిరిని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయి కమిటీ కన్వీనర్ల సమావేశంలో తాలూకా ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి కుర్మిద్ద యాదగిరిని మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కుర్మిద్ద యాదగిరిని శాలువాలతో ఘనంగాసన్మానించారు.కార్యక్రమంలో సింగిల్‌విండోమాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి,జంగయ్యయాదవ్, జూలూరుబాలస్వామి, ఆంజనేయులు, శశిధర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, రామస్వామి, జంగయ్యగౌడ్, ఆంజనేయులు, పెద్దయ్య తదితరులు ఉన్నారు.

## బిల్డింగ్ కార్మికులకు పెన్షన్ అమలు చేయాలి



భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**కొత్తకోట, మార్చి 9,ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుడు 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు వెల్పేర్ బోర్డు ద్వారా 10 వేల రూపాయలు నెలకు పెన్షన్ అమలు చేయాలని.తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామాలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్పేర్ బోర్డు నిధులు పక్కదారి పట్టించకుండా నిర్మాణ రంగ కార్మికులకు వర్తింపచేయాలని కోరారు.గత ప్రభుత్వము అసెంబ్లీ ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మోటర్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్‌కు నిధులు విడుదల చేయాలని కోరారు.పక్క గృహాలు అవని కార్మికలకు వెల్పేర్ బోర్డు ద్వారా 10 లక్షలు కేటాయించి ఇండ్ల నిర్మాణ పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు రాములు,కార్యదర్శి కృష్ణయ్య,కోశాధికారి ఆంజనేయులు,ఉపాధ్యక్షులు డిగిరి,నారాయణ,కురుమన్న,రాజు,బి కురుమయ్య,ఎన్ రవి,టి రాజు,బాలయ్య,వీబి కురుమయ్య,శ్రీనివాసులు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ, బిడ్డల ప్రాణాలు కాపాడిన యువత ఫౌండేషన్ సభ్యులు



రక్తదానం చేస్తున్న అనిల్

**మహబూబ్‌నగర్,మార్చి 09 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన అచల అనే గర్భిణి మహిళ డెలివరి కోసం కవితరెడ్డి ఆసుపత్రిలో చేరగా, అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా డెలివరీ చేయటానికి ఆమెకు రక్తం తక్కువగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఎబి+ పాజిటివ్ రక్తం ఎక్కించాలని వైద్యులు నిర్ధారించారు. వెంటనే వారి కుటుంబ సభ్యులు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యులు అనిల్ అనే రక్తదాతకు సమాచారం ఇవ్వడంతో మహాశివరాత్రి పర్వదినాన ఉపవాసం ముగించుకొని రాత్రి 10గం.ల సమయంలో కూడా స్వచ్ఛందంగా ముందుకువచ్చిఏబి+పాజిటివ్ రక్తదానంచేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు.

## 30 పడకల ఆసుపత్రిని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి



**ఉప్పునుంతల,మార్చి 09 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల 30 పడకల ఆసుపత్రిని జిల్లా మలేరియా అధికారి డా. తారాసింగ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్‌ను పరిశీలించారు. ల్యాబ్‌లో చేస్తున్న పరీక్షల గురించి ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరీక్షలు జరిపిన తర్వాత తదితర అంశాలపై పలు సూచనలు, సలహాలు అందించారు. జిల్లా అధికారితో పాటు ఫార్మాసిస్టు శ్రీనివాసులు, స్టాఫ్‌నర్సు వెంకటమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ సందీప్‌లు ఉన్నారు.

## శ్రీరామలింగేశ్వరుడిని దర్శించుకున్న ప్రముఖులు



**చిన్నచింతకుంట,మార్చి 09 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకొని మండల కేంద్రంలోని చిన్న వడ్డెమాన్ గ్రామ సమీపంలో స్వయంభూగా వెలసిన శ్రీ రామలింగేశ్వరుని జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మహాశివరాత్రిలో ప్రధాన ఘట్టమైన లింగోద్భవ కాలంలో శ్రీ రామ లింగేశ్వరునికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సృష్టికి మూల మైన పరమ శివుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. వీరివెంట విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఆలయ ఫిట్‌పర్సన్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

# పల్లె ఆసుపత్రిలో సదుపాయాలు కరువు

- ఇబ్బందులు పడుతున్న రోగులు
- యూరిన్ కంటైనర్ లేక టీ గ్లాసులు అందజేయడం విడ్డూరం..

**గోపాలపేట మార్చి 9 ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మూత్ర పరీక్షలు చేయాలంటే చాయ్ టీ గ్లాస్ లోనే పరీక్షలు చేస్తున్న వైనం వనపర్తి జిల్లా గోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ఓ పక్క చూస్తే గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావలసిన వసతులు కల్పించడం లేదని అర్థమవుతుంది. గతంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాగా ఉన్న క్రమంలో గోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇలాంటి ఇబ్బందులు లేకపోలేదు. కానీ జిల్లాలు మారాక కావలసినన్ని అందుబాటులో ఉన్న సదుపాయాలు మాత్రం అందడం లేదు. కూత వేటు దూరంలో వనపర్తి జిల్లా పేరుకే మాత్రం అన్నట్టుగా తెలుస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావలసిన మందులు పరీక్షలు చేసే కంటైనర్లు ఉన్నా కూడా ఎందుకు సప్లై చేయడం లేదో తెలియాల్సి ఉంది. ఆరోగ్య శాఖ జిల్లా కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావలసిన మందులను ఎందుకు అందడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉన్న తరుణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండే మొబైల్ వాహనం వెళ్లి నెలకు సరిపడే మందులను తెచ్చుకునేవారు.కానీ నిత్యం జిల్లా ఆసుపత్రికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 108మొబైల్ వాహనాలు రాకపోకలు జరుగుతూనే ఉంటాయి. వైద్య సిబ్బంది ఎవరో ఒకరు జిల్లా ఆసుపత్రికి వెళ్లి కావలసిన వసతులను సమకూర్చుకోవచ్చు. జిల్లా ఆసుపత్రిలో స్టాక్ లేకపోవడమా లేక పల్లె ఆసుపత్రి నుండి వైద్య సిబ్బంది వెళ్లి తెచ్చుకోలేకపోతున్నారా రోగులు ఆరోపిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలంటే, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. యూరిన్ కంటైనర్ లేక టీ గ్లాసులు అందజేయడం విడ్డూరంగా ఉందని రోగి అటెండర్లు ఇదేంటని ఆశ్చర్యపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్య శాఖ అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు రోగులు కొరుతున్నారు.





గోపాలపేట ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిలో యూరిన్ టెస్టులు చేయడానికి సిద్ధం చేసుకున్న టీగ్లాసులు

**డాక్టర్ కృష్ణకుమారి వివరణ..**

గోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మూత్ర పరీక్షలు చేయాలంటే యూరిన్ కంటైనర్లు స్కూటమ్స్ స్టాక్ లేకపోవడం పట్ల టీ గ్లాసులు వాడాల్సి వస్తుంది. జిల్లా స్టాక్ పాయింట్‌లో స్కూటమ్ యూరిన్ కంటైనర్లు స్టాక్ లేవని జిల్లా స్టాక్ పాయింట్‌లో చెప్పడం పట్ల ప్రస్తుతానికి వాటిని వాడుతున్నాము. వెంటనే తెప్పించి యూరిన్ కంటైనర్ వాడతాం..

## నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణోత్సవం



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**బిజినేపల్లి,మార్చి 09 ప్రభాతవార్త:** శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. పాలెం వెంకన్న ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామలింగేశ్వర శివాలయంలో వేదపండితులు స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ జున్నాశేఖర్‌రెడ్డి,విజయరాణి దంపతులు తలంబ్రాలను తెచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. దేవాలయం శివనామస్మరణతో మార్మోగింది. స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దేవాలయ ప్రధాన అర్చకులు కురావి రామానుజాచార్యులు అర్చక బృందంతో వేద మంత్రోచ్ఛరణాల మధ్య శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం ప్రత్యేకంగా నిర్వహించారు. గణపతి పూజ, మండపారాధన, స్వస్తివాచనం, కంకణధారణ, జిలకర బెల్లం, యజ్ఞోపవీతధారణ, కన్యాదానము,మాంగళ్యధారణ, తలంబ్రాలు సమర్పణ, క్రతువులతో సామూహికంగా నిర్వహించారు. పరమశివుని కళ్యాణం జరగడం లోకంశాంతియుతంగా ఉండేందుకు ఆలయ అభివృద్ధికి పాల్గొన్న భక్తులకు ఈ ప్రాంత కర్షకులకు పాడిపంటలు, వ్యాపార అభివృద్ధి, సిరి సంపదలు, అష్టైశ్వరాలు సిద్ధించేందుకు ప్రథమంగా ఆది దంపతుల కళ్యాణం నిర్వహించామని తెలిపారు. స్వామివారికి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు, ముత్యాలు,పగడాలతో కూడినతలంబ్రాలు స్వామివారి కళ్యాణానికి సమర్పించారు. అనంతరం పాల్గొన్న మహిళలకు, భక్తులందరికి ముత్యాలు పగడాలవితరణ చేశారు.ఆలయ ప్రాంగణంలో మహిళలు వచ్చే సామూహిక కుంకుమార్చన ఘనంగా నూతనంగా తులసి కోటను ప్రతిష్ట చేసి భక్తులకు విశేషంగా సిరిసంపదలు అందాలని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ జున్నాశేఖర్‌రెడ్డి తెలిపారు. శ్రీ రామలింగేశ్వరస్వామి వారికి ఏకపారాయణ రుద్రాభిషేకం, పుష్పార్చన బిల్వార్చన, పంచామృత, వివిధ ఫలరస అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రత్యేకంగా పండ్లు, ఫలహారాలు, ఫలరసాలు, తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం, తలంబ్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహార్చకులు జయంత్, చక్రపాణి, ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ రంగారావు, మండల పరిషత్ అధ్యక్షులు పి. శ్రీనివాస్‌గౌడ్, గ్రామపెద్దలు డా. పి.గోపాల్, టీచర్ శారద సొప్పరి, బాలస్వామి, పెద్ద కుర్మయ్య, వెంకటేశ్వర్లు, గోపాలస్వామి, జగన్‌మోహన్, బస్విరెడ్డి, మనుసాని వెంకటరమణ, శంకర్ లింగం, వేణు, నితిన్, వేద్రాద్రి, సిబ్బంది, బాబయ్య, సేవకులు బండారు జగదీష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

## మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించిన మాజీ సీఎం కేసీఆర్

■ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌రెడ్డి



**గద్వాల్ ప్రతినిధి, మార్చి9, ప్రభాతవార్త:** బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా షాద్నగర్‌కు చెందిన, ఉమ్మడి జిల్లా మాజీ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డిని మాజీ సీఎం కేసీఆర్ శనివారం సాయంత్రం ప్రకటించారు. ఎమ్మెల్సీగా నవీన్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కేసీఆర్ ఎమ్మెల్సీలను,మాజీ ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీఎంపీరావుల చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**వనపర్తి టౌన్,మార్చి9,ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్బంగా దర్శనానికి వెళ్లి అక్కడ రెండవ కాశీగా పిలువబడే కందూరు రామలింగేశ్వర స్వామి దగ్గర నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా భరత్ ప్రసాద్ గెలవాలని వనపర్తి బిజెపి టౌన్ ప్రెసిడెంట్ బచ్చు రాము స్వామివారి ని మొక్కుకొని అర్చన చేయించడం జరిగింది.ఈ సందర్బంగా భారతదేశంలో పార్లమెంటు అభ్యర్థులు ప్రకటించిన 185 సీట్లులలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి చిన్న వయసులోనే ఎంపీగా గర్వకారణంగా ఉన్నదని మరి అదే విధంగా పిలిస్తే పలికే నాయకుడు భరత్ ప్రసాద్ పేరులోనే భరత్ ఉంది కాబట్టి ఖచ్చితంగా 400 ఎంపీ సీట్లు గెలుపులలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి గెలుస్తుందని దాదాపు రెండు లక్షల మెజార్టీతో వస్తుందని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు మంచి శుభవార్త తెలిపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం ఉజ్వల గ్యాస్ సిలిండర్ వంద రూపాయలు తగ్గించడం జరిగింది.అదేవిధంగా గడిచిన పదేళ్లలో మహిళాభ్యున్నతికై అనేక సంస్కరణలు తీసుకొచ్చారని మహిళా ఆత్మగౌరవకోసమై 11 కోట్ల మరుగుదొడ్లు,కట్టెల పొయ్యి ద్వారా వంట చేసి అనారోగ్యానికి గురవుతున్న మహిళా మూర్తులను పీఎం ఉజ్వల యోజన ద్వారా 10 కోట్ల ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు,2020 నుంచి 2029 వరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాడని,కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతిసెలవులు 12వారాలుస్థానంలో26 వారాలు చేశారని,స్వాతంత్రం వచ్చి 60 ఏళ్ల వరకు బ్యాంకు మెట్లెక్కని మహిళలకు 50 కోట్ల జీరో జన్‌ధన్ అకౌంట్లు తెరిపించారని,4 కోట్ల, మహిళలకు పీఎం ఆవాస్ యోజనద్వారా పక్కా ఇల్లు నిర్మించి గృహప్రవేశం చేయించారని, పురిటలోనే అమ్మా యిలను చంపేస్తున్నారని తద్వారా బాలికల జనాభా తగ్గుదలను గుర్తించి పీఎం సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల జనాభాను పెంచారని,జాతీయ హెల్త్ మిషన్‌తో ఆశా కార్యకర్తల ద్వారా ఆడపిల్లల జనాభానుపెంచారని,జాతీయ హెల్త్‌మిషన్‌తో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలను పౌష్టికాహారం అందించి శిశువు మరియు మాతృ మరణాలను పూర్తిగాతగ్గించారని ఇలాంటి అనేక పథకాలు కేవలం మహిళాల కోసమే ప్రవేశపెట్టి మహిళ పక్షపాతిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీకియువకులు మహిళలు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఐదు కిలోమీటర్లు దూరం సమాపంలో తిరుమలనాథ స్వామి తిరుమలయ్య గుట్ట పైన వెలసిన శ్రీశ్రీవెంకటేశ్వరస్వామినిపర్యటక కేంద్రంగా ప్రకటించాలని విన్నవించడం జరిగింది.కందూరు రామలింగేశ్వర స్వామిని వేడుకోవడం జరిగింది.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యం

**జోన్ 9,10 ల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం**

**పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు మిథున్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 09 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో జరిగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా మీటింగ్ జోన్ 9,10లలోఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బిజెపి రాష్ట్ర నాయకులు ఎపి మిథున్‌రెడ్డి, అసెంబ్లీ ఇంఛార్జి అచ్చుగట్ల అంజయ్య సన్నాహక సమావేశం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పాలమూరు పట్టణంలోని జోన్ 9,10లలో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బిజెపి రాష్ట్ర నాయకులు, ఎపి మిథున్‌రెడ్డి, అసెంబ్లీ ఇంఛార్జి అచ్చుగట్ల అంజయ్య సన్నాహక సమావేశం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పాలమూరు పట్టణంలోని జోన్ 9,10 (వార్డు నంబర్ 12,13,18,20,29, 36,42,43,46,47)లోని బూత్ అధ్యక్షులు శక్తికేంద్రం ఇంఛార్జిలు, జోనల్ ఇంఛార్జిలతో అమిత్ మీటింగ్ కోసం సన్నద్ధం చేశారు. ప్రతి ఒక్కరు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించే ముఖ్య అంశాలు, పోలింగ్‌బూతుల బలోపేతంగురించి చర్చించిసూచనలు ఇచ్చారు. అసెంబ్లీ ఇంఛార్జి అచ్చుగట్ల అంజయ్య, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ కుమార్‌తో పాటు ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి, హాజరైన బిజెపి నాయకులు, కార్యకర్తలు

## ఈదుల బావి తండాలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**కొత్తకోట మార్చి 9 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం ఈదుల బాయి తండాలో శనివారం కొత్తకోట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరపు బీచ్పల్లి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. గ్రామ అధ్యక్షులు శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు రవి నాయక్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాకేష్ నాయక్, కోశాధికారి రమేష్ నాయక్, గౌరవ సలహాదారులు రమేష్ నాయక్, శంకర్ నాయక్, రాములు నాయక్, వాల్యా నాయక్, యూత్ అధ్యక్షులు ఏ శ్రీను నాయక్, ఉపాధ్యక్షులు ఏ రవి నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, కోశాధికారి గౌడ్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు దేవుల నాయక్, ఎన్‌ఎస్‌యు ఐఅధ్యక్షులు జగన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అమరెందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మనకు ఎప్పుడు అండగా ఉంటుందని మన ఎమ్మెల్యే జీఎంఆర్ కూడా ఎల్లవేళలామనకు సహకరంగాఉంటాడని తెలిపారు. మన గ్రామాలను మనం అభివృద్ధి చేసుకుందాం అందరం కలిసి కట్టుగా పని చేసుకుందామని అన్నారు. మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మనమందరం ఎమ్మెల్యే జీఎంఆర్ నాయకత్వంలో పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జ్ ముస్తఫా, మన్యం, నాగరావు రాజకుమార్, అబ్దుల్ ఖాదర్, బొందల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నారీ శక్తి పరుగు పందెం విజయవంతం



**వనపర్తి టౌన్ మార్చి 9ప్రభాతవార్త:** నెహ్రూ యువ కేంద్రం , నిస్వార్థ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన నారీ శక్తి 500 మీటర్స్ పరుగు పందెంలో వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు చాలా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని డిఎస్‌ఓ సుధీర్ రెడ్డి ప్రారంభించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. నారీ శక్తి ముఖ్య ఉద్దేశం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోడిఎస్‌ఓ సుదీర్‌రెడ్డి మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకట్ ప్రసాద్. లెక్చరర్ పి శ్రీనివాస్, పిఈటి మురళి కృష్ణ నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సా ని అరవింద్. సంస్థ సభ్యులు వంశీ, అభినయ్,కార్తిక్, హర్ష, శరత్, కాళ్యాణ్, మహేష్, పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేయరాదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి



**గద్వాల ప్రతినిధి, మార్చి9,ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం పట్టణ ప్రజలచే ఇండ్ల దగ్గర ఆటోల ద్వారా చెత్త సేకరించేందుకుగాను ఈ నెల నుండి ప్రతి ఇంటికి నెలకు 60 నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని వెంటనే ప్రజల వద్ద చెత్త సేకరణకు డబ్బులు వసూలు చేయడం నిలిపివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం కార్యాలయంలో జరిగిన పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గతంలో మునిసిపాలిటీ నుండి ఆటోల ద్వారా చెత్త సేకరించే వారనీ అందుకు సంబంధించిన ఖర్చు మునిసిపాలిటీ నుండి భరించేవారని ప్రస్తుతం చెత్త సేకరించే పనులను కాంట్రాక్టర్ కు అప్పగించి ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయిస్తున్నారని ప్రజలపై భారాలు వేసే ఈ పద్ధతిని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.పట్టణ సంస్కరణల్లో భాగంగా చెత్త పన్ను, నీటి పన్ను ఇలా ప్రజలువినియోగించే ప్రతి వస్తువు పైన యూజర్ చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసేందుకు సిద్ధపడుతున్నారని పట్టణ సంస్కరణలను ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేశారు.ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మరోవైపు పట్టణాల్లో ఉపాధి కరువై చాలీచాలని బతుకులతో జీవితాలు గడుపుతున్న పేద ప్రజలు ఇలాంటి చార్జీలు భరించలేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని వెంజనే చెత్త సేకరించే పనులకు డబ్బులు వసూలు చేసే పద్ధతిని మానుకోవాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.నరసింహ,ఉప్పేరు నరసింహ దేవదాసు, ఈదన్న, ఆంజనేయులు, బాలకృష్ణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడే బిసి జనగర్జన మహాసభ

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 09 ప్రభాతవార్త:** బిసి సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబోతున్న బిసి జనగర్జన మహాసభకు భారీ సంఖ్యలో బిసిలు హాజరు కావాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్ కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గాయత్రి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న బిసి జనగర్జన మహాసభకు భారీ సంఖ్యలో బిసిలు హాజరవుతారని రాబోయే ఎన్నికల్లో బిసిల పాత్ర అనే అంశంపై అదేవిధంగా, బిసిల రాజకీయ చైతన్యమే లక్ష్యంగా నిర్వహించబోతున్న మహాసభలో ప్రముఖ వక్తలు రాజకీయ పక్షాలకు సంబంధించిన బిసి నేతలు హాజరై తమవాణి వినిపించబోతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి అన్ని కులసంఘాల నేతలు అధ్యక్ష, కార్యదర్శులు హాజరై బిసిలపాత్ర తదితర విషయాలపై ప్రసంగించబోతున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, బిసి సమాజ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు పి. సతీష్‌సాగర్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు

**రేవల్లి,మార్చి 9,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఆలయాల్లో శివనామస్మరణ మారు మోగింది.వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శాయినాయిపల్లి గ్రామ సమీపంలో గట్టు మల్లయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి గ్రామాల నుంచి దేవాలయానికి మహిళలు భక్తులు వేకువ జాము నుంచే తరలివచ్చి ప్రత్యేర పూజలు నిర్వహించారు.మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.09, తేదీన బోనాలు,10 తేదీన వజ్రోత్సవము,ఎద్దుల బండ్లు తిరుగుట బోనాలు,11 బిందసేవ కార్యక్రమం భజనలు చేస్తూ గ్రామాల్లో నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి గట్టు మల్లయ్య విజయవంతం చేయగలరని దేవాలయ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయంలో ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం



**భూత్పూర్, మార్చి 9, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భూత్పూర్ పట్టణంలో వెలసిన ఎనిమిది శతాబ్దాల చరిత్ర కల్గిన శ్రీరామలింగేశ్వరాలయంలో పరమశివుని ప్రత్యేక పూజలు, శివపార్వతుల కల్యాణోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ సత్తూర్ అశోక్‌గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివపార్వతుల కల్యాణ్యాన్ని తిలకించిన వారిలో మండల పరిషత్ చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, నిర్వహికులు టి మురళిధర్‌గౌడ్‌తో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, మూస బాలస్వామి, ముక్త శ్రీశైలం, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, మొహ్మద్ సాధిక్, పులగుర్ల మల్లేష్, గొడుగు వెంకటరాజు, గడ్డం రాములు, బోరింగ్ నర్సింహులు, గడ్డం ప్రేమ్, గడ్డం యాదయ్య,, సత్తూర్ కృష్ణయ్యగౌడ్, వడ్ల బాలస్వామి, చీపుర్ల సాయిలు, చీపుర్ల తిరుపతయ్య, గడ్డంశ్రీనివాసుల, గడ్డం మునుస్వామి, బజార్ పరుశురాం, దొబ్బలి శ్రీశైలం, మండి ఆటో వెంకటయ్యతో పాటు బీజేపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, టినరేందర్‌గౌడ్, సత్తూర్‌సత్తయ్యగౌడ్ , గంగాపురం రవీందర్, లిక్కి హరినాథ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్, జైదు శ్రీనివాసులు, గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్ గౌడ్, లిక్కి రాజేశ్‌గౌడ్, లిక్కి శ్రీనివాస్‌గౌడ్, పవన్‌కుమార్,

## 102వ సంవత్సర ఉర్సేసుల్తానీ ఉత్సవాలను విజయవంతం చేయాలి

**లింగాల, మార్చి09 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అగాపుర, బోయిన్‌గూడ కమాన్ వద్దగల అందరూన్ దర్గాహజ్రత్ సర్దార్‌బేగ్ (ర.అ) 102వ సంవత్సర ఉర్సే సుల్తాని, హజ్రత్ ఖాజా సయ్యద్ సుల్తాన్ అలీషా బుఖారి చిస్తీ, ఖాద్రి నిజామి ఖలందరికి ఫక్రి మిర్జాయి మహా ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కార్యనిర్వాహకులు సయ్యద్ షాహ్ నిజాముద్దిన్ హారూని శనివారం ఒక ప్రకటనలో కోరారు. మార్చి 12న గుసుల్ షరీఫ్ అసర్ నమాజ్ తర్వాత సాయంత్రం 5 గం.లకు గుసుల్ షరీఫ్ మహఫిలే సమా, 13న సందల్ ముబారక్ అసర్ నమాజ్ తర్వాత సాయంత్రం 5 గం.లకు సందల్ ముబారక్ బాద్ నమాజె తరావిహ్ మహిఫిలె సమా, సందల్ మాలి, ముషాయిరా, 14న చిరాగాహ్ బాద్ నమాజె తరావిహ్ చారాగాహ్, మహిఫిలె సమా 15న ఉదయం 9 గం.లకు ఖురాని ఖాని, మహిఫిలె సమా, రంగ్ ఓ షేవ్ ఖుషి, చాదర్ గుల్, మజారె షరీఫ్ కార్యక్రమాలు ఉంటాయనిఆయన కోరారు. భక్తులుఅధిక సంఖ్యలో హాజరై ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని లింగాలకు చెందిన మహ్మద్ రఫీ కోరారు.

## శనైశ్చరస్వామికి తిల తైలాభిషేక పూజలు



**బిజినేపల్లి, మార్చి 09 ప్రభాతవార్త:** నందివడ్డెమాన్ గ్రామంలో మాఘ మాసం శనివారం చతుర్ధశి నాడు శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులుడా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాఘ మాసంలో శనివారం అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్ధశి అమావాస్య తిథులు రావడం ప్రత్యేకత అన్నారు. భక్తుల జన్మరిత్యా, గోచార రిత్య అర్ధాష్టమ శని, అష్టమ శని, ఏలినాటి శని గ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినినువ్వులనూనె, జల్లెడుపూలు, జమ్మి ఆకులతో ఈ రోజు పూజించారని చెప్పారు. బ్రహ్మసూత్రం గల పరమశివుడికి ఈ రోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించారు. గణపతి, నందీశ్వం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర, అర్చనలు పూజలో పాల్గొన్నారు. శివమాల ధారణ స్వాములు పరమ శివుని పూజలో పాల్గొని దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సాయి, సిబ్బందిగోపాల్‌రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెల్లో మల్లయ్య జాతర..బోనాలు



**భూత్పూర్, మార్చి 9, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా ప్రతీ ఎటా ఆనవాయితిగా జరిపే మల్లయ్య జాతర, బోనాలు శనివారం భూత్పూర్ మండలంలోని గోప్లాపూర్, పోతులమడుగు, గోపన్నపల్లెలో ఘనంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు మల్లయ్యకు బోనాలు సమర్పించు కున్నారు. గోప్లాపూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డితోపాటుబీఆర్ఎస్ నాయకులు మేకల సత్య నారాయణ, పట్నం శ్రీశైలం, లక్ష్మారెడ్డిలతో పాటు కాంగ్రెస్ నాయకులు లాలూనాయక్, నర్సింహులుపాల్గొనగా, గోపన్నపల్లెలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో బత్తుల మల్లేష్, కొట్ల రాములు, కొట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

## శివయ్యకు ఘనంగా పూజలు



**చిన్నంబావి, మార్చి 09 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు గుమ్మడం శివసాగర్ గ్రామ రైతు కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి శివ మాట్లా డుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయాలు గూడెం గ్రామంలో ఉన్నాయని ప్రాచీన మూకగుళ్లలో శివుడు శివలింగరూపంలో కొలువై ఉన్నాడని గ్రామానికి ఎంతో ఘన చరిత్ర కలిగి ఉన్న ఆలయాలు గ్రామంలో ఉండడం గొప్పతనం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో రైతు కమిటి అధ్యక్షుడు, క్యాతూర్‌రాముడు, రంగస్వామినాయుడు, బిచ్చన్న, వెంకటస్వామి, బాలకృష్ణ, లక్ష్మోజి, బాలీశ్వరి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 09 ప్రభాతవార్త:** ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని సిఐ తెలిపారు. శనివారం సాయంత్రం ఉట్కూర్ టౌన్, తిప్రాస్‌పల్లి గ్రామంలో పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజలలో ఆత్మ విషయాన్ని విశ్వాసాన్ని పెంపొందించేందుకుఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికి జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బి. శ్రీనివాసులు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీస్ సిబ్బంది

### రాజ్యాంగాన్ని మార్చాలని చెప్పిన కెసిఆర్‌తో

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పొత్తు సిగ్గుచేటు

**ధర్మసమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఇంఛార్జి దశరథ్‌కుమార్**



మాట్లాడుతున్న ధర్మసమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఇంఛార్జి దశరథ్‌కుమార్

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 09 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడిన మాజీ సీఎం కెసిఆర్‌తో బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పొత్తు సిగ్గుచేటని డీఎస్పీ నాయకులు దశరథ్‌కుమార్ అడ్వకేట్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పొత్తులు అనేది రాజకీయాలలో సర్వసాధరణమే కావచ్చు. కానీ మిమ్మల్ని ఓ పార్టీ అధ్యక్షుడిగా కంటే ఎక్కువగా ఈ రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు ప్రజా సంఘాల వాళ్లు ఒక విశ్వసనీయ వ్యక్తిగా మిమ్మల్ని చూశారని పేర్కొన్నారు. కానీ ఏదైతే ప్రజలలో మొదటి నుంచి ఉన్న అనుమానాలు ఉన్నాయో బిఆర్ ఎస్ వదిలిన బాణం అని దళితుల ఓట్లు చీల్చడానికే కెసిఆర్ కుట్రపూరిత ప్రణాళికలో భాగంగా తమరి రాజకీయ ప్రవేశం జరిగిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లుగానే బీఎస్పీ రాష్ట్రంలో బిజెపి అనుబంధ పార్టీ బిఆర్ఎస్‌కి మీ పార్టీ మద్దతు ఇచ్చిందని ఇంతకాలం మేధావులు, విద్యార్థి నిరుద్యోగులుఅనుకున్నది నిజం అయిందన్నారు. స్వరాష్ట్ర తెలంగాణ దశాబ్దకాల పరిపాలనలో తెలంగాణ ప్రజల్ని, విద్యార్థులని, నిరుద్యోగుల్ని ప్రత్యేకంగా దళితులను కుట్రపూరితంగా అణిచివేసిన వ్యక్తి కెసిఆర్. ఆయా వర్గాలు మీ మీద పెట్టుకున్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని వమ్ము చేస్తూ మీ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ఎదుగుదల కోసం ఇన్నాళ్లు మీరు ఆడిన రాజకీయ నాటకానికి, బాగానే తెరదించారు. కానీ ఈ మూడు నెలల్లో బిఆర్ఎస్‌లో కాని, కెసిఆర్‌లోఏ మార్పు చూశారో, మీ పొత్తు వల్ల తెలంగాణ సమాజానికి ప్రయోజనమా? మీ వ్యక్తిగత ప్రయోజనమా? ఖచ్చితంగా తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిందే అన్నారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా పొత్తు పెట్టుకునే హక్కు మీకు ఉండవచ్చు. కానీ ఇన్నాళ్లు విద్యార్థి, నిరుద్యోగులు, దళితులు, బడుగు, బలహీన వర్గాల పేరు చెప్పి రాజకీయం చేసిన మీరు ఆ సమాజానికి సమాదానం చెప్పిన తర్వాత పొత్తులు, ఎత్తులు, జిత్తులతో ఎంపి అవుతారా, కేంద్రమంత్రి అవుతావా అది మీ వ్యక్తిగత కానీ ఇన్నాళ్లు కెసిఆర్ తోటి పోరాడింది మీ వ్యక్తిగత ప్రయోజనాలకోసం ఆడిన నాటకంగా తేటతెల్లమైందన్నారు. కాన్షిరాం ఐడియాలజీ పని విధానం గంగలో తొక్కి ప్రవీణ్ వ్యక్తిగత నిర్ణయాలతో కాన్షిరాం ఐడియాలాజిక్ వ్యతిరేకంగా పనిచేస్తూ బహుజనులకు రాజ్యాధికారాన్ని దూరం చేస్తూ కాన్షిరాంను కంప్లీట్‌గా చంపడానికి ఈరోజు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కంకణబద్దులై ఈ రాష్ట్రంలో మునుగోడు ఎన్నికలలో పాతిక ఒప్పందం బయటపడింది. కానీ ఈ రోజు స్వయంగా తీనే వెళ్లి కలవడంతో ఆయన నిజ స్వరూపం బయటపడింది. సబ్బండ కులాలుసాధించుకున్న తెలంగాణ గడ్డమీద ఎస్సీ, ఎస్టీ, బిసిలకు స్వశక్తితో స్వరాజ్య పదివేల కిలోమీటర్ల పాదయాత్ర విజయమే ఫలితమే ధర్మసమాజ్ పార్టీ డా. విశారదన్ మహరాజ్‌తో ఒక దశాబ్ద కాలంలో బహుజనుల రాజ్యం వస్తుంది గుర్తుపెట్టుకోండని అన్నారు.

## వనపర్తి మండల అధ్యక్షుడిగా కడుకుంట్ల సంద వెంకటేష్ నియామకం



మండల అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 09, ప్రభాతవార్త:** బిజెపి వనపర్తి మండలం అధ్యక్షుడిగా కడుకుంట్ల గ్రామానికి చెందిన సంద వెంకటేష్ ను నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ శనివారం నియామక పత్రం అందించడం జరిగింది. కడుకుంట్ల గ్రామానికి చెందిన సంద వెంకటేశ్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా మండల యువ మోర్చా అధ్యక్షునిగా వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా పార్టీ నియామవాళికి అనుగుణంగా నడుచుకుంటూ పార్టీ విస్తరణకు కృషి చేసిన సంద వెంకటేశ్ నిబద్ధతను గుర్తించి వనపర్తి మండల రూరల్ అధ్యక్షులుగా నియమించారని, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంద వెంకటేశ్ మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బి.శ్రీశైలం, జిల్లా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పెద్దిరాజుఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకు లకు అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు కదిరే మధు, ఎద్దుల దేవేందర్, పోతు శ్రీనివాసులు, రాజేశ్, కాటమోని శ్రీనివాస్‌గౌడ్, వాకిటి సుదర్శన్, జైపాల్‌రెడ్డి, కోమారి అంజి, రాకేశ్‌రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సోషలిస్టు రాజ్య స్థాపన కోసం కార్యకర్తలు పని చేయాలి

**● సిపిఐ జాతీయ సమితి నాయకులు ఎండి యూసుఫ్**




సిపిఐ శిక్షణ తరగతులు మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**అమరచింత మార్చి 9 ప్రభాతవార్త:** దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన సంపద అందాలంటే సోషలిస్టు లిరాజ్య స్థాపన కొరకు కార్యకర్తలకు కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి నాయకులు ఎండి యూసుఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకలోని పల్లె గ్రామంలో సిపిఐ మక్తల్ నియోజకవర్గం కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణ తరగతులకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను నష్టాల్లో ఉన్నాయని సాకుతో నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. లాభాల్లో ఉన్న రైల్వే, విమానయ, టెలిఫోన్, విద్యుత్తు, ఎల్ఐసి రంగాలను పుర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పజెపకపడం జరిగిందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ఎన్నికలలో ఏడాదికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ఇప్పటివరకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. దేశంలో మతోన్మాదం ముసుగులో మళ్లీ అధికారం చేపట్టాలని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వామపక్ష భావాల వ్యక్తులు బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి, విజయరాములు, సిపిఐ జిల్లా నాయకులు శ్రీహరి, సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, సిపిఐ నాయకులు భాస్కర్, రాబర్టు, నరసింహ శెట్టి, మల్లేశ్, కుతుబ్, గోపాల్, శ్యాంసుందర్, రమేశ్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపీగా వంశీచంద్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 09 ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయబోయే చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ కుమార్, సీనియర్ నేత కట్టా సురేష్‌గుప్తా కోరారు. పాలమూరు ఎంపి టికెట్ వంశీచంద్‌రెడ్డికి కేటాయించడంతో మక్తల్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చడంతో పాటు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ గత ఎంపి ఎన్నికల్లో ఎవరూ ముందుకు రాకపోయినా వంశీచంద్‌రెడ్డి ధైర్యంగా పోటీలో నిలబడి గణనీయమైన ఓట్లు సాధించారని, తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేలో ముందంలో ఉన్నా టికెట్‌ను ఇతరులకు త్యాగం చేశారని గుర్తు చేశారు. మక్తల్‌లో 17 వేలకుపైగా వాకిటి శ్రీహరికి మెజార్టీ వచ్చిందని, అంతకు రెండింతలు 35 వేల మెజార్టీని వంశీచంద్‌రెడ్డికి అందించి, భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు క్రిష్ణయ్యగౌడ్, ఎంపిటిసి రామలింగం, కావలి తాయప్ప, మందుల నరెందర్, బి. వెంకటేష్, సత్యారం రవి, వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, రాఘవేందర్‌గౌడ్, నగేష్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, సురెందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగరాలి

**-కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలి -పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల**



**భూత్పూర్, మార్చి 9, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయదుందుభి మోగించేందుకు కార్యకర్తలు, నాయకులు కష్టించి పనిచేసి పార్టీ విజయానికి పాటుపడాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన తన క్యాంపు కార్యాలమైన అన్నాసాగర్‌లో కార్యకర్తలు, నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లోగులాబీ జెండాఎగురేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంమాజీ సీఎంకేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యత కార్యకర్తపై ఉందని అన్నారు. బీఆర్ఎస్‌పార్టీకి చెందినసర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీ టీసీలు, ఎంపిపీలు, మున్సిపల్ చైర్మన్లు బీఆర్ఎస్ ముఖ్యనాయకులు బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఈ నెల 10న ఆదివారం ఉదయం పది గంటలకు జిల్లా కేంద్రంలోని జెజెఆర్ ఫంక్షన్‌హాల్‌లో మహబూబ్‌నగర్ పార్లమెంటరీ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం ఉంటుం దని సమావేశానికి పార్లమెంట్ నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ఎంపిటీసీలు, సర్పంచులు, ముఖ్యనాయకులు తప్పక హాజరు కావాలని ఆల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్, మండల పరిషత్ చైర్మన్లు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు వామన్‌కుమార్‌గౌడ్, మనెమోని సత్యనారాయణ, మూస సాయిలు, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మేకల సత్యనారాయణతో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు పెన్షన్ అమలు చేయాలి

**కొత్తకోట, మార్చి 9, ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుడు 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10 వేల రూపాయలు నెలకు పెన్షన్ అమలు చేయాలని. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామాలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు పక్కదారి పట్టించకుండా నిర్మాణ రంగ కార్మికులకు వర్తింపచేయాలని కోరారు. గత ప్రభుత్వము అసెంబ్లీ ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మోటర్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న క్లెయి మ్స్ కు నిధులు విడుదల చేయాలని కోరారు. పక్క గృహాలు అపని కార్మికలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10 లక్షలు కేటాయించి ఇండ్ల నిర్మాణ పనులకు నిధు లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భవన నిర్మా ణ కార్మికసంఘంఅధ్యక్షులు రాములు, కార్యదర్శి కృష్ణయ్య, కోశాధికారి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు డిగిరి, నారాయణ, కురుమన్న, రాజు, బి కురుమయ్య, ఎన్ రవి, టి రాజు, బాలయ్య, వీబి కురుమయ్య, శ్రీనివాసులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు వస్తుంది



స్కూల్ అసిస్టెంట్ ఎం.శోభారాణిని ఘనంగా సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి

**వనపర్తి టౌన్, మార్చి 9, ప్రభాతవార్త:** నిబద్దతతో, అంకితభావంతో పనిచేస్తే ఆత్మసంతృప్తి కలుగుతుందని ఎం ఎల్ సి ఏ వి ఎన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ వనపర్తి జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ సమావేశంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన ఎం శోభారాణి స్కూల్ అసిస్టెంట్ జెడ్.పి.హెచ్.ఎస్ ఘనాపూర్ ని శాలువతో సన్మానించి, మెమెంటు ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు వృత్తిని బద్దతతో ఉండాలని వృత్తిపట్ల ఫ్యాషన్ కలిగి ఉండాలని, ఏదో సాధించాలనే తపన, విద్యార్థులను గొప్పవారుగా చేయాలని ఆరాటం ఉన్నప్పుడు సమాజం గుర్తింపునిస్తుందని అన్నారు. సొంత ఖర్చులతో గణిత ల్యాబ్ ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు శోభారాణి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, విష్ణువర్దన్, రాష్ట్ర బాధ్యులు కరుణాకర్ గౌడ్, వరప్రసాద్‌గౌడ్‌వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఫిషర్ మ్యాన్ కో ఆపరేటివ్ సొసైటీలో ఎన్నికైన డైరెక్టర్లు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 09 ప్రభాతవార్త :** జిల్లా ఫిషర్ మ్యాన్ కో ఆపరేటివ్ సొసైటీలో ఎన్నికైన డైరెక్టర్లలో మంగళవారం అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుంది. జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ టైటస్ పాల్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన జిల్లా ఫిషర్ మ్యాన్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ ఎన్నికల ఆఫీసర్ టైటస్ పాల్ తెలియజేశారు. ఈ ఎన్నికల్లో 11 మంది సభ్యులు ఎన్నిక రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫిషర్ మ్యాన్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికలలో ఎన్నికైన 1 ఉషనప్ప, నీరటి నరసింహులు నాయుడు, కె. సరోజ, పి. ఆంజనేయులు, ఆనంద్, ఎ.శ్రీనివాసులు, ఎ.కాంత్‌కుమార్, వెంకటేష్, హనుమంతు, టి. రామకృష్ణ, జి.విజయ్‌కుమార్‌లు ఎన్నికైన ఈ 11 మంది పాలకవర్గ సభ్యులందరి సమక్షంలో 12వతేదీ ఉదయం 8.30గం.లకు జిల్లా ఫిషరీస్ కార్యాలయంలో అధ్యక్షుడి, ఉపాధ్యక్షుడి ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ ఎన్నికల ఆఫీసర్ టైటస్‌పాల్ తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 09 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో వెలసిన అతి పురాతనమైన నగరేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం 9 గం.లకు నగరేశ్వరస్వామి, జనార్ధనస్వామి, వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆర్యవైశ్య సంఘం సహకారంతో ఉపవాసం విడిచే భక్తులకు వాసవి క్లబ్ సభ్యులు అన్నదానం చేశారు. ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సోమవారం భజన కార్యక్రమం, అలాగే ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పాలుట్ల బాలరాజ్, కార్యదర్శి కల్వాల్ కిశోర్, కోశాధికారి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కట్టా సురేష్, మనసాని వెంకటేష్, కావలి శ్రీహరి, కొత్త సుజిత్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు.

## కలియుగ కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మం

**కొత్త మాధవరావు ట్రస్టు చైర్మన్ కళ్యాణ్‌రావు**

**మల్యాల బ్రహ్మంగారి దేవాలయానికి రూ. 15 లక్షల విలువ గల రథం బహూకరణ**

**చిన్నంబావి, మార్చి 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన కొత్త మాధవరావు ట్రస్టు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల గ్రామంలో గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మం దేవాలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం కెఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్‌రావు కుటుంబ సమేతంగా వీరబ్రహ్మంగారి కళ్యాణోత్సవం, రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మం స్వామికి ఒక భక్తునిగా ఆలయానికి తన సొంత ఖర్చులతో కొత్త కళ్యాణరావు 15 లక్షల విలువగల రథాన్ని చేయించి శివరాత్రి సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవం జరిపించి నూతన రథంపై స్వామివారి విగ్రహాలను ఊరేగించి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ పూజారి జేజి నాయన ఆధ్వర్యంలో వందలాదిమంది భక్తులతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు ట్రస్టు సభ్యులు ఆకుల వెంకటేష్, శ్రీనివాస్‌యాదవ్, డా. శ్రీనివాస్ లక్ష్మినారాయణ, బన్నెల శివ మల్లయ్య, చిన్నంబాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కొల్లం కృష్ణయ్య పాల్గొన్నారు.



